ప్రణాళిక బద్ధంగా పంచాయతీల అభివృద్ధి

విశాలాంధ్ర-మందస: ప్రణాళిక బద్ధంగా పంచాయతీ లను అభి వృద్ధి చేసుకుంటే ప్రజల నుంచి మన్ననలు పొందవచ్చని ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీఓ తిరుమల కుమార్‌లు పేర్కొన్నారు. మందస మం డల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీల ముం దస్తు ప్రణాళికలు ఎలా రూపొందించుకోవాలన్న విషయంపై శిక్షణ నిర్వ హించారు. ఈ శిక్షణలో పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక లు రూపకల్పనపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరి పాలన అధికారి బి. రుషేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పం చాయతీ కార్య దర్శులు, పాల్గొన్నారు.

విద్యా ద్వారా విజ్ఞానం : అదనపు జిల్లా జడ్జి కిషోర్‌బాబు

విశాలాంధ్ర-మందస: విద్యా ద్వారానే విజ్ఞానం లభిస్తుందని తద్వారా ఏపని చేయాలి..ఏ పని చేయకూడదనేది తెలుస్తుందని, కాబట్టి అందరు చదువుకోవాలని సోంపేట కోర్టు ఆరవ అదనపు జిల్లా జడ్జి కె. కిషోర్ బాబు పేర్కొన్నారు. శనివా రం మందస మండలం లోని పాతకోట, బుడంభో గ్రామాల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించా రు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సు లో బాల్య వివా హాలు వాటి వలన కలుగు అనర్దాలను వివరించారు. అదేవిదంగా కులవివక్షత, అంటరానితనం, ఏమేనా ఉంటే పోలీస్ లను ఆశ్రయించడం ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలకు న్యాయం చేసేందుకు కోర్టులున్నాయని, అన్నారు. కార్యక్రమం లో సి. ఐ. ఎం. తిరుపతి రావు, న్యాయవాదులు వై. కృష్ణ మోహ న్, ఎం. సి హెచ్. శ్రీనివాస రావు, జగదీష్ పండా, ఎస్ ఐ. కె. కృష్ణ ప్రసాద్, ఎం. ఈ. ఓ లక్షణరావు, ఎం. ఎల్ ఎస్ ఎస్. సిబ్బంది సుజాత, పీటర్, మరియు స్థానికులు పాల్గొన్నారు. ....

పలాస ఎమ్మెల్యే గన్‌మాన్ మృతి

విశాలాంధ్ర-పలాస: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గన్ మెన్ గా పనిచేస్తున్న తలగావు శంకరరావు(38) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. శంకరరావు కు బ్రయిన్ స్ట్రోక్రా రావడంతో శ్రీకాకుళంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. శంకరరావు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. శంకరరావు స్వగ్రామం పలాస మండలం వీరభద్రాపురం కావడంతో ఆ గ్రామంలోనే డి.ఎస్.పి వి.వెంకట అపారావు ఆద్వర్యంలో పోలీసు అధికార లాంచనాలతో శంకరరావుకు అంత్యక్రియలను జరిపించారు.

పోలీస్ అసోషియేషన్ ఆర్థిక సహాయం....

శ్రీకాకుళం జిల్లా ఆర్మీ రిజర్వు విభాగంలో ఉంటూ పలాస ఎమ్మెల్యే శిరీష గన్ మేన్ గా పనిచేస్తు అనారోగ్యంతో మృతి చెందిన శంకరరావు కుటంభానికి కాశీబుగ్గ డి.ఎస్.పి వి.వెంకట అప్పారావు ఆద్వర్యంలో పోలీస్ ఆఫీసర్స్ అసోషియేషన్ అధ్యక్షులు ఆర్ క్రిష్ణారావు, ట్రెజరర్ కె.భుజంగరావులు మృతుడు శంకరరావు భార్య తలగావు శిరీషకు లక్ష రూపాయలు చెక్కును ఆర్థిక సహాయంగా అసోషియే షన్ తరుపున అందించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష శంకర రావు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా పరా మర్శించారు. శంకరరావు అంత్యక్రియలలో టిడిపి నాయకులు, ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, పీరు కట్ల విఠల్, బూర్లె క్రిష్ణంరాజు, విజయ్, హర్ష, చంద్రమౌళి, పోలీస్ ఆఫీసర్స్ అసోషియేషన్ కార్యవర్గ సభ్యులు నరసింగరావు, ఆర్వి శంకర్ ప్రసాద్, ఆర్ ఎన్వలు హరనాద్,రవి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పలాస: గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ న్యాయవాది బి. కామేశ్వరరావు పట్నాయక్ అన్నారు. పలాస లో పోస్ట్ మెట్రిక్ ట్రిబల్ బాయ్స్ హాస్టల్ నందు శనివారం పలాస జూనియర్ సివిల్ జడ్జి, అధ్యక్షులు, మండల న్యాయ సేవా సంఘం పలాస సూచనలపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వ హించారు. ఈ సందర్భంగా బి. బి కామేశ్వ రరావు పట్నాయక్, కే.దేవరాజులు మాట్లాడుతూ విద్యార్థు లందరూ కూడా గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించి, అదేవిధంగా వైద్య సదుపా యాలను పొంది అభివృద్ధి చెందాలని, విద్య ద్వారా మాత్రమే ఉన్నత శిఖరాలను అధిరోహిం చగలరని తెలియజేశారు. డిగ్రీ ,ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా వారి వారి గ్రామాలలో వారి తల్లిదండ్రులకు వారితో పాటు ఉన్న అక్క చెల్లెళ్లకు అందరికీ కూడా ఈ బాల్యవివాహాల నిషేధం చట్టంపై, మరియు తధానంతరం కలిగే దుష్ప్రభ వాలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. యువత ముందుకు వచ్చి ఇటువంటి అనర్థాలు జరగకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నం పేట అంగన్వాడీ కార్యకర్త నియామకం

విశాలాంధ్ర-ఆమదాలవలస: బూర్జ ఐసిడిఎస్ పరిధి లోని అన్నం పేట అంగన్వాడి కార్యకర్త నియామకం ఉత్తర్వులను ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ శనివారం అందించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అన్నం పేట గ్రామానికి చెందిన వందాన మహాలక్ష్మి కి నియామక పత్రాన్ని అందించారు. జూన్‌లో విడుదలైన నోటిఫికేషన్ ద్వారా ఆమె ఎంపిక అయినట్లు అధికారులు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ మజ్జి శ్రీరాముల నాయుడు, మండల నాయకులు సైలడ దుర్గారావు, రామకృష్ణ, శ్యాంసుందర్రావు, కూటమి నాయకులు ఐసిడిఎస్ పిఓ, సిబ్బంది నియామక పత్రం అందించిన వారిలో ఉన్నారు.

స్ఫూర్తి విజయవంతం

విశాలాంధ్ర-రణస్థలం: విజయవాడ లో సంచార జాతుల వికాసం కోసం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన "స్ఫూర్తి" కార్యక్రమం లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి 32 జాతులకు సంబంధించిన సంచాలకులు పాల్గొన్నారు. వారి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డా. కె లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే లు విష్ణు కుమార్ రాజు, పార్థసారథి పాల్గొన్నారు.

అర్చకుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కవిటీ: కవిటిలో గల శ్రీ చింతామ ణి అమ్మవారి ముఖ్య అర్చకులలో ఒకరైన జన్ని గోపాలు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు.ఈ సందర్భంగా అతని కుటుం బ సభ్యులకు శ్రీ చింతామణి ట్రస్ట్ (హైదరా బాద్) ఇందిరా దేవి కుటుంబ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ నగదు ను స్థానిక సర్పంచ్, చింతామణి అభివృద్ధి కమి టీ సభ్యులు పూడి లక్ష్మణరావు, ఉషోదయ యువజన సంఘ సభ్యులు ఆరంగి కృష్ణారావు, మాజీ జెడ్పిటిసి బి రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు చేతులు మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కవిటి గ్రామానికి చెందిన ఆరంగి రాజు అర్చకుడు కుటుంబానికి వెయ్యి రూపాయలు అందజేశారు.

వేలం పాటలో రూ. 8వేలుకు లడ్డును కైవసం చేసుకున్న ధర్మారావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జాతీయ రహదారి కొత్తపేట బీ.ఎస్.ఎం. పెట్రోల్ బంకు ఎదురుగా వాణిజ్య సముదా యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం జరిగిన లడ్డు వేలం పాటలో స్థానిక వర్తకుడు సకలాభక్తులు ధర్మరాజు రూ.8001కు లడ్డు దక్కించుకున్నాడు. అలాగే వినాయక మెడలో వేసిన నోట్ల దండను జామి కేశవ రూ. 6001కు కైవసం చేసుకున్నాడు. అలాగే రాత్రికి 300 మం దికి అల్పాహారం ఏర్పాటు చేశారు. వినాయక లడ్డు ప్రసాధా న్నికాలనీ వాసులకు పాటదారులు ధర్మారాజు పంచిపెట్టాడు.

సాయిరోహిత్‌కు రూ.లక్షా పది వేలు సహాయం

విశాలాంధ్ర-సోంపేట:సోంపేటకు చెందిన సాయి రోహిత్ అనే విద్యార్థి అనారోగ్య సమస్యతో బాధ పడు తున్న పరిస్థితుల్లో చికిత్స ఖర్చుల కోసం శనివారం లక్షా 10వేల రూపాయల సహాయం అం దజేశారు. సోంపేటలో గల యశోదనగర్ వీధి స భ్యులు రూ. 34 వేలు, స్థానిక ఏపీ మోడల్ స్కూల్ లో విద్యార్థుల నుంచి కలెక్ట్ చేసిన రూ.76 వేలు కలిపి మొత్తం లక్షా 10వేలు అందజేశారు.

15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేప డుతున్నామని మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంక రరావు అన్నారు. శనివారం ఆ యన మాట్లాడుతూ స్థానిక పెద్దపేట వీధిలో సుమారు రూ.6లక్షల తో సిమ్మెం ట్ రహదారి నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే పట్టణ శివార్లలో ఉన్న డంపింగ్ యార్డులో సుమారు రూ. 5లక్షల తో సిమ్మెంట్ రహదారులు నిర్మాణం, గ్రావెల్ పనులు, జంగిల్ క్లియరెన్స్ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, వైస్ ఎంపిపి ప్రతినిధి, పాగోటి రాజా రావు, వార్డు మెంబర్లు, పొట్నూరు కృష్ణప్రసాద్, ముద్దాడ అప్పలనాయుడు, ఈ.ఓ, వి.ద్రాక్షా యిణి, ప్రముఖ బట్టల వ్యాపారి, వైశ్యరాజు శ్రీనివాసరాజు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

సిమ్మెంటు రహదారి పనులు ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలో నీటి తీరువా పన్నులు వసూలు చేయటం వేగవంతం చేయాలని తహశీల్దార్, టి.సత్యన్నారాయణ అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మం డలంలోని విఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా తహశీల్దార్, సత్యన్నారాయణ మాట్లాడుతూ నేటి వరకూ కుల ధృవీకరణ పత్రాలను తీసుకోలేని వ్యక్తులకు త్వరితగతిన సుమోటో కుల ధృవపత్రాలు మంజూరు చేయాలన్నారు. అలాగే గ్రీవెన్స్ సెల్‌లో సమస్యలపై ధరఖాస్తులు ఇచ్చే ప్రజానీకానికి వారి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకో వాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి చెందిన లబ్ధిదారుల ఆధార్‌కార్డుల నెంబర్లు సరిచేయా లన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, పొదిలాపు శ్రీనివాసరావు, మండల సర్వేయర్, అప్పలస్వామి, ఆర్.ఐ, సాయిరాం, విఆర్వోలు, చక్రవర్తి, తోట లక్ష్మణరావు, శ్యాం, శ్రీనివా సరావు, బి.పైడయ్య, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ హ్యాండ్ బుక్ ద్వారా విద్యార్థులకు బోధన చేయాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: టీచర్ హ్యాండ్ బుక్ ద్వారా విద్యార్థులకు, ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధన చేయాలని మండల విద్యాశాఖాధికారులు-1,2 యు.శాంతారావు, పి.దాలినాయుడు అన్నారు. శనివారం మండలంలోని సత్య వరం, ఉర్లాం, బాడాం, మడపాం, బొరిగివలస, నరసన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో క్లస్టర్ మీటింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ పాఠాలు బోధించిన తర్వాత విద్యార్థుల యొక్క స్పందనను టీచర్ హ్యాండ్ బుక్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే ఈ వర్షాకాలంలో విద్యార్థులకు ప్రాణాంతక వ్యాధులు సోకకుండా పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్‌కు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫోటో నెం-4(ఎన్‌ఎస్పీటి) సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ, దాలినాయుడు

కృష్ణదాస్‌కు సన్మానం చేసిన వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగం

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక వైసిపి కార్యా లయంలో శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల రాష్ట్ర స్టూడెంట్ వింగ్ జాయింట్ సెక్రటరీగా నియామకమైన ముద్దాడ గోవింద్, స్టేట్ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీ, మహ్మామద్ అబ్దుల్ సిరాజుద్దీన్, స్టేట్ కల్చరల్ వింగ్ జాయింట్ సెక్రటరీ, నందుపల్లి పైడయ్య తదితరులు కృష్ణదాస్‌కు దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ వైసిపి అధినేత, జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ఈ పదవులకు న్యాయం చేసి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, కనపల శేఖర్‌రావు, దుల్ల వెంకటరమణ, పాగోటి గోవిందరావు, తంగుడు సుబ్రహ్మణ్యం, పాగోటి భరత్, బుద్ధల రాజశేఖర్, కోటివల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్రంలోని నిత్యావసర వస్తువుల పంపిణీలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయటం జరిగిందని రాష్ట్ర ఎస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి, మాజీ మెంబర్, బెవర రాము అన్నారు. శనివారం స్థానిక పచోరీనగర్, హనుమాన్ నగర్ కాలనీల్లో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు సుమారు 200 పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్‌కార్డుపై ప్రత్యేకంగా క్యూర్ కోడ్ ఉండటం వలన నిత్యావసర వస్తువుల పంపిణీలో అవకతవకలు చోటుచేసుకోవన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ లబ్ధిదారులు, బెవర వెంకట శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతిగృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలంబుడితి గ్రామంలో 98 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన బాలికల వసత గృహాన్ని స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి శనివారం ప్రారంభించారు. సర్పంచ్ పొన్నాన శంకర్రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథి గా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. బుడితి ప్రాంత అభివృద్ధికి తాను శాసనసభ్యునిగా ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేస్తున్నట్లు మరింత చేస్తానని ఆయన అన్నారు. ఈ సమా వేశంలో ఎంపీపీ చిన్నాల కూర్మి నాయుడు, అధికార పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ ధర్మాన తేజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, ఎంపీటీసీ సర్పంచ్ పొన్నాన శంకర్రావు, సారవకోట సహకార సంఘాధ్యక్షులు సురవరపు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ముందస్తు ప్రణాళికలు : ఎంపీడీవో

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముందస్తు ప్రణాళిక తయారు చేయుటకు శనివారం ఒక్కరోజు సర్పంచ్ ఎంపీటీసీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ఎంపీడీవో వి వి మురళీమోహన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి కార్యక్ర మాలు చేయాలనే దానిపై ఒక ప్రణాళిక తయారు చేయాలని ప్రజా ప్రతినిధులకు ఆయన సూచిం చారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్ర మాలు ముమ్మరంగా చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో ఏ ప్రభాకర్ రావు అన్నారు. శిక్షణకు ముందు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఉపాధ్యక్షులు ప్రతినిధి శోభనాపురం మురళి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచా యతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరసిద్ధి వినాయకుని 25వ వార్షికోత్సవం.

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బెజ్జిపుట్టుగ గ్రామంలోని బార్లవీధిలో శ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి శనివారం వినాయ కుని నిమజ్జనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి వరసిద్ధి వినాయకుని పూజ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా 25 రకాలు ప్రసాదాలు ఏర్పాటు చేసి వినాయకునికి నైవేద్యంగా సమర్పించారు. బార్ల వీధిలో ఉన్న ఔత్సాహికులు అయిన 25 మంది భక్తులు ఇంటి వద్ద నుండి 25 రకాల ప్రసాదాలను కమిటీ వారు అదేసాలు మేరకు ఏర్పాటు చేశారు. వినాయకుని పూజ అనంతరం గ్రామం తోపాటు చుట్టుప్రక్కల గ్రామాల భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూజా కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మండల పిఎసిఎస్ అధ్యక్షులుగా కూచెట్టి కాంతారావు

విశాలాంధ్ర సంతబొమ్మాళి. సంతబొమ్మాళి మండలం పిఎసిఎస్ అధ్యక్షుడుగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం డైరెక్టర్ కూచెట్టి కాంతారావు నియామక మయ్యారు. ఈ మేరకు సంబంధిత అధికారుల నుంచి శనివారం ఉత్తర్వు లు అందాయని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించినందున, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహ న్ నా యుడు గుర్తించి, ఈ పదవి తనకు పదవి బాధ్యతలు తనకు అప్ప చెప్పా రని, వారికి జీవితాంతం రుణపడి ఉంటానని కాంతారావు తెలిపారు. కాంతారావు నియామకం పట్ల మం డల తెలుగుదేశం పార్టీ నాయకులు జీర్ భీమారావు, రెడ్డి అప్పన్న, పంగ అసిరి నాయుడు, మోడీ రామ చంద్రరావు, సూరాడ రాయుడు, పరపతి రాజశేఖర్ రెడ్డి, సిమ్మ గోవిందరావు, సూరాడ ధనరాజు, సూరా డ దాసురాజు, గుట్ల మల్లేశ్వరరావు, షవ్వాన ప్రసాదరావు, ఎన్ని గౌరు నాయుడు, చింతాడ భీమారావు, ఎస్ఎల్ నాయుడు, చిన్ను రవి, తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డైరెక్టర్లుగా చాట్ల అప్పలస్వామి, వాడరేవు పాలేసు నియామకమయ్యారు.

టిఎంఫ్ మెటీరియల్ ను పాఠశాల పాయింట్ వద్దకు చేర్చాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: క్లస్టర్ పాఠశాలలకు సరఫరా చేయబడిన టిఎంఎఫ్ మెటీరియల్ ను పాఠశాల పాయింట్ వద్దకు చేర్చకుండా ప్రధానోపాధ్యాయులే నేరుగా వచ్చి తీసుకువెళ్లాలని అధికారులు చెప్పడం పూర్తిగా ప్రభుత్వం బాధ్యతారాహిత్యం గానే భావించవలసి వస్తుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శిలు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణ అధికారుల తీరును తప్పుపట్టారు. తల్లికి వందనం పేరిట తల్లుల ఖాతాలో వేసిన 13వేలు మినహా మిగిలిన 2వేల రూపాయలు ప్రభుత్వం టిఎంఫ్ కు కేటాయించారని, అటువంటప్పుడు టిఎంఫ్ మెటీరియల్ ను స్కూల్ పాయింట్ వద్దకు ఎందుకు చేర్చడం లేదన్నారు. ఈ విధంగా ఉపాధ్యాయులనే మెటీరియల్ తీసుకుని వెళ్ళమనడం ప్రభుత్వానికి తగదని టిఎంఎఫ్ మెటీరియల్ ను గుడ్లు, చిక్కీలు పంపిణీ మాదిరిగా స్కూల్ పాయింట్ వద్దకు చేర్చాలని ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కళాకారుడు లోకనాథం సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బి గొనప పుట్టుగ సీనియర్ కళాకారుడు బాలిక లోకనాథం చేసిన సేవలు మరువలేనివని ఇచ్ఛాపురం ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి బొరివంక బాలగణేష్ యూత్ ఆధ్వర్యంలో సీనియర్ కళాకారుడు బాలక లోకనాథం కు బొరివంక గ్రామ స్తుల సమక్షంలో ఇచ్ఛాపురం ఎస్ఐ శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ కళాకారు డు లోకనాథం పాఠశాలల్లో అలాగే గ్రామాల్లో వాతావరణ కాలుష్యం, సైబర్ నేరాలు, సెల్ ఫోన్ తో అనర్థాలు, బాల్యవివాహాలు, తదితర అంశాలపై అవగాహన కలిగిస్తూ అందర్నీ చైతన్య పరచటం అభినందించాల్సిన విషయమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బల్లెడ లక్ష్మణమూర్తి, సీనియర్ పాత్రికేయులు కేశవరావు, శిల్పి బైరి తిరుపతి, కళాకారుడు బి రాజేష్, బల్లెడ శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ సీఈఓగా చిరంజీవి.

విశాలాంధ్ర-కవిటి: కవిటి పిఎసిఎస్ సీఈవోగా బెందాళం చిరంజీవి ని నియమించారు.ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ చేతుల మీదుగా బెందాళం చిరంజీవికి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు బాసు దేవ్ ప్రధాన్, మండల తెదేపా అధ్యక్షులు పి కృష్ణారావు, మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, బెందాళం చిట్టిబాబు, ఆరంగి అనిల్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోటబొమ్మాళి న్యాయవాధులు సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసరావు అన్నారు. ఆయన శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సీ హాస్టల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు వారి యొక్క విధులు, రైట్ టు ఎడ్యుకేషన్, చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్, పిల్లలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ మొదలగు చట్టాల కోసం తెలియజేశారు. అలాగే చట్టం ముందు అందరూ సమానులేనని, అంటరానితనం నిర్మూళన కోసం ప్రభుత్వం చాలా కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశాలులో సీనియర్ న్యాయవాది పల్లి వాసుదేవరావు, జి విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె. శ్రీదేవి హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

ఎం ఈ ఓ-2 గా గోవిందరావు

విశాలాంధ్ర-తకోటబొమ్మాళి: మండల విద్యాశాఖాధికారి-2 గా పూర్తి అదనపు బాధ్యతలతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీరు గోవిందరావు ను నియమిస్తూ ప్రాంతీయ సంయుక్త విద్యాసంచాలకులు (ఆర్జెడీ), జిల్లా విద్యాశాఖ అధికారుల నుం చి శనివారం ఉత్తర్వులు వచ్చాయి. ఇంతవరకూ ఈ బాధ్యతలు నిర్వ హించిన ఎల్.వి.ప్రతాప్ ఇటీవల ఉద్యోగ పదవీ విరమణ పొందిన నేపథ్యంలో ఎంఈఓ- 2 స్థానం ఖాళీ ఏర్పడింది. దీంతో ఈ స్థానంలో గో విందరావు నియమించారు. ఈ సందర్భంగా గోవిందరావుకు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీముఖలింగం పుణ్యక్షేత్రంలో నేడు రుద్ర పారాయణం

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామం లో ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు రుద్ర పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సాయిబాబా సంఘ సభ్యులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శ్రీకాకు ళం జిల్లాలో ఉన్న పలువురు అనేక మంది మేధా వులు సత్సంగ కార్యక్రమాలు ప్రత్యేక పూజలు జరుగుతున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జ్ఞాన సందేశాన్ని అందుకుం టారని సత్యసాయి సేవా సభ్యులు కోరారు బాబా వారి జన్మదిన సందర్భంగా ముందస్తుగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

సీ, డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-కవిటి: పాఠశాలల్లో ఇటీవల నిర్వహిం చిన ఎస్ఏ1 పరీక్షల్లో సీ, డీ గ్రేడ్లో ఉన్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎఫ్ఏ1 మార్కులను ఆన్లైన్లో పొందుపర్చాలని ఎంఈవో 2 ఎస్.రామకృష్ణ అన్నారు. ఈమెకు శనివారం బోరి వంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయు లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రోజుకారోజు సిలబస్ పూర్తి చేయా లని, అసెస్మెంటు పుస్తకాలను దిద్ది మార్కులు ఆన్లైన్ తప్పక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ బి. తులసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేలంలో రూ.65,500లు పలికిన వినాయకుడి లడ్డు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం దూగాన పుట్టుగలో శ్రీ వంశోద్ధారక పెద్దతాత గ్రామ సంఘం మరియు యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన గణపతి ఉత్సవాల్లో నాల్గువ రోజు శనివారం నిర్వహించిన లడ్డు వేలం పాట నిర్వహించగా అందులో పలువురు పాల్గొని ఉత్కంఠ రేపించారు. చివరకు గ్రామానికి చెందిన తోట మధు (డాక్టర్) తండ్రి అయిన రంగారావు రూ.65,500 వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దలు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయన్ని అభినందించారు.

చింత కుటుంబాన్ని దువ్వాడ పరామర్శ

విశాలాంధ్ర- వజ్రపుకొత్తూరు: మండలం ఉద్దాన రామకృష్ణపురం మాజీ సర్పంచ్ చింత జనార్ధనరావు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పలాస పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్(బాబా), పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబులు శనివారం గ్రామానికి వెళ్లి జనార్ధన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకస్మికంగా శివైక్యం అవ్వడం చాలా బాధాకరం..వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ గ్రామానికి సర్పంచ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఈయన వెంట జుత్తు నీలకంఠం, మరడ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కొర్లకోటలో కేవీ, యూవీ యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధన

విశాలాంధ్ర -ఆమదాల వలస: ఆమదాలవలస మండ లం కొర్లకోట గ్రామంలో కె.వి మరి యు యువి యూ త్ ప్రతినిధులు వినాయక చవితి పండుగ సంద ర్భంగా దాతల సహకా రంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. చవితి వినా యకుని ప్రతిష్ఠి నుంచి రాత్రులు ప్రా చీన సంస్కృతి సాంప్రదాయ కార్యక్ర మాలు, మహిళల ముగ్గుల పోటీలు, చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్ర మాలతో స్థానిక ప్రజలను రంజిం ప చెసాయి. సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు, సనపల డిలేశ్వరావు సభ్యులు ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలుగా కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో అన్నెపు భాస్కర రావు, అన్నెపురాజు, చిగు రపల్లి వెంకట్రావు, అన్నెపు గోవిందరావు, అన్నె పుకిషోర్ చిగురపల్లి రామ్మో హన్ రావు పేడాడ కల వరాజు, చిగురుపల్లి అన్నాజీ, సనపల తేజేశ్వరరావు, బి మురళీ తమ్మినేని అనిల్ తదితరులు పాల్గొ న్నారు. అలాగే సాయంత్రం వినాయక నిమజ్జనోత్సవం కార్య క్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు

ప్రాథమిక దశ నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర -కవిటి: విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే పోటీతత్వం అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకో వచ్చునని హెచ్ఎం శమళ్ల రాజబాబు అన్నారు. ఈ మేరకు గురువారం కమళా యి పుట్టుగలో జరిగిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన కుసుంపురం ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులను శనివారం పాఠశాల వద్ద ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామపెద్దలు యువకులు పాల్గొన్నారు.

పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి వైసీపీ వ్యూహం..?

చైర్మన్ బల్ల గిరిబాబుకు ఇరకాటంలో పెట్టేందుకేనా..!

విశాలాంధ్ర-పలాస: పలాస అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రమైన పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో వైసీపీలో ఆధిపత్య వ్యూహానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కు వ్యతిరేకంగా ఉన్న మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుపై రాబోయే మున్సిపల్ సమావేశంలో అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టేందుకు మాజీ మంత్రి అనుకూల మున్సిపల్ కౌన్సిలర్లు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ చైర్మన్ పదవి మరో ఆరు నెలల కాలం ఉన్నప్పటికీ చైర్మన్ గిరిబాబుకు తమ తడాఖా చూపడానికి మాజీ మంత్రికి అనుకూలంగా ఉన్న వైసీపీ శ్రేణులు సన్నద్ధం అవుతున్నట్టు బయట ప్రచా రం జరుగుతుంది. ఇటీవల కాలంలో మాజీ మంత్రి డా. అప్పలరాజు వ్యతి రేకులతో చేతులు కలిపి గిరిబాబు కలివిడిగా ఉంటున్నారని వారు అనుమా నిస్తున్నారు. ఈ నేపథ్యంలో చైర్మన్ పదవి నుంచి ఆయనను దింపడమే శ్రేయోస్కరమని ఈ వర్గాలు అంచనా వేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. గత సాధారణ కౌన్సిల్ సమావేశంలో పద్మనాభపురం వద్ద ఒక వ్యక్తి మార్కెటింగ్ కమిటీ కార్యాలయం గోడ పడగొట్టి రహదారి నిర్మించారని ఆరోపిస్తూ వైసీపీ కౌన్సిలర్లు డీసెంట్ పెట్టారు. దీనికి సమాధానం వచ్చే సమావేశాల్లో తెలియజేస్తామని కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు హామీ ఇచ్చారు. కాగా శుక్రవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో డీసెంట్ పై కమిషనర్ సమాధానం చెప్పకపోవడంతో వైసీపీ సభ్యులు సమావేశం నుండి వాకౌట్ చేసి తమ నిరసనను తెలియజేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జరిగిన విషయాలను మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు దృష్టికి తేవడంతో చైర్మన్ బల్ల గిరిబాబు పై అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు వైసిపి కౌన్సిలర్లతో సమాలోచనలు జరుపుతున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా గత మున్సిపల్ ఎన్నికలు వైసిపి పాలనలో 2021మార్చిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి ఘనవిజయం సాధిం చింది. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లో గల 31 వార్డులలో 23 మంది వైసీపీ కౌన్సిలర్లు, ఎనిమిది మంది టిడిపి కౌన్సిలర్లు విజయం సాధించారు. అయితే మొదట్లో వైసిపి చైర్మన్ అభ్యర్థిగా సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ ఆశించారు. అయితే కొన్ని సమీకరణాలు మారడంతో బల్ల గిరిబా బుకు చైర్మన్ పీఠం వరించింది. ఆయన హయాంలో సజావుగా సుపరి పాలన సాగుతుండగా తన పాలనలో కొంతమంది వేలు పెడుతు న్నారని భావిస్తూ వచ్చారు. కాలక్రమేణ వైసీపీలోనే ఉంటూ పార్టీ కార్యకలా పాలకు దూరంగా వ్యవహరించడంతో పార్టీ కౌన్సిలర్లలో ఆయన పట్ల దూరం పెరి గింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ డం.. మున్సి పాలిటీ అభివృద్ధి పరిచేందుకు.. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు చైర్మన్ బల్ల గిరిబాబు సన్నిహితంగా మెలుగుతుండడం కూడా అవిశ్వాస తీర్మానానికి ఒక కారణం కావచ్చని పలువురు భావిస్తున్నారు.

ఒకవేళ అవిశ్వాస తీర్మా నం చైర్మన్ పెడితే వైసిపి 23 మంది కౌన్సిలర్ల లో 17వ వార్డు కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలో చేరిపోవడంతో వైసిపి కౌన్సిలర్ల సంఖ్య 22 కు చేరింది. కాగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు ఉండగా 25 వ వార్డు కౌన్సిలర్ వజ్జ బాబురా వు ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవిలో ఉండ దంతో ఇటీవల తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో టిడిపి సంఖ్య ఏడుకు చేరిన శ్రీకాంత్ టిడిపిలో చేరడంతో కౌన్సిల్‌లో ఎనిమిది మంది టీడీపీ కౌ న్సిలర్లుగా వ్యవహరి స్తున్నారు. వీరికి తోడు చైర్మన్ బల్ల గిరి బాబు, ఎక్స్ ఆఫీసియో సభ్యులుగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వ్యవహరిస్తున్నారు. టిడి పికి సంబంధించి పదిమంది ఉండగా వైసీపీకి సంబంధించి 22 మంది ఉ న్నారు.అయితే అవిశ్వాసంపై వైసిపిపంతం నెగ్గేపరిస్థితులు కనిపిస్తున్నాయి..!

కొత్తూరు, భామిని మండలాలో న్యాయ విజ్ఞాన సదస్సులు

విశాలాంధ్ర,కొత్తూరు: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కొత్తూరు, భామిని మండలాల్లో కొత్తూరు జూనియర్ కాలేజీ, మరియు నల్లారాయి గూడ గ్రామంలో శనివారం రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు మరియు కొత్తూరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి కందికట్ల రాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో జూని యర్ సివిల్ కోర్ట్ జడ్జి కందికట్ల రాణి మాట్లాడుతూ బాల్య వివాహాల నిరో ధక చట్టం గూర్చి విద్యార్థుల్లో అవగాహన కల్గిస్తూ, అంటరానితనం అమానుషం అని, మానవత్వం అనేది ప్రతి మనిషికి ఉండాలని తెలియజేశారు. షెడ్యూల్ ట్రైబ్ మరియు షెడ్యూల్డ్ క్యాస్ట్ అనే వివక్షత లేకుండా ఉండాలని చెప్పారు. కుల దూషణ చేస్తే శిక్షార్హులు అవుతారని, విద్యార్థులకు హక్కులు బాధ్యతలు గూర్చి సవివరంగా తెలియ జేశారు. పెద్దలు, ఉపాధ్యాయులు యెడల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని, ర్యాగింగ్ చేయడం నేరం పట్టుబడితే శిక్షార్హులు అవుతారని, సెల్ఫోన్ ఉపయోగాలు, వాటి అనర్థాలు గూర్చి, విద్యార్థినీ విద్యార్థుల ఎడల గుడ్ టచ్ మరియు బ్యాడ్‌టచ్ గురించి అవగాహన కల్పించారు. అనం తరం కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాద్, ఎస్సై ఎమ్.డి అమీర్ అలీ, బత్తిలి ఎస్సై జి. అప్పారావులు మాట్లాడుతూ వాహనాలు నడుపుటలో ప్రతి ఒక్కరు లైసెన్సులు పొంది ఉండాలని అప్పుడే వా హనాలు నడుపుటకు మీరు అర్హులని, మరియు సిగ్నల్స్ గూర్చి అందరూ బాగా తెలుసుకుని వాహ నాలు నడపడం శ్రేయస్క రమని, మద్యం తాగి వాహనాలు నడపరాదని తెలియజేస్తూ కొన్ని చట్టాలపై వారికి అవగాహన కలిగించారు.ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో కొత్తూరు బార్ ప్రెసిడెంట్ ఎం. అప్పారావు, న్యాయవాదులు వల రౌతు సుధాకర్, గేదెల పాల్గొనరావు, ధర్మా రావు, రాడ రాజు, పాల్గుణరావు, ప్రసాదరావు, అలాగే జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ధనుంజయ రావుతో పాటు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : సీనియర్ సివిల్ జడ్జి నిర్మల

విశాలాంధ్ర-టెక్కలి: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని సీనియర్ సివిల్ జడ్జి బి. నిర్మల అన్నారు. శనివారం మండలంలోని సవర ముఖలింగాపురం గిరిజన గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలన మరియు ముందస్తు గర్భం వలన కలిగే నష్టాలు పై గ్రామ ప్రజలుతో ఆమె న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ 21 సంవత్సరాలు నిండని పురుషులు మరియు 18 సంవత్సరాలు నిండని స్త్రీలు వివాహం చేసుకొంటే దానిని బాల్య వివాహంగా పరిగణిస్తారని, బాల్య వివాహాలు వల్ల పిల్లల యొక్క విద్య దెబ్బ తింటుందని, శిశు మరణాల రేటు పెరుగుతుందని, తక్కువ బరువున్న పిల్లలు పుట్టడం తదితర సమస్యలు వస్తాయని తెలిపారు. బాల్య వివాహం చేసుకున్నవారికి, బాల్య వివాహం జరిపించినవారికి మరియు బాల్య వివాహాలను ప్రోత్సహించినవారికి కఠినమైన శిక్షలు విధించబడతాయిని ఆమె హెచ్చరించారు. అలాగే బాలికలకు ముందస్తు గర్భం వలన కలిగే నష్టాలు గురించి ఆమె వివరించారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, న్యాయవాది పొట్నూరు ఆనందరావు,ఎస్సై పి. రఘునాధరావు, ఎంఈఓలు డి. తులసీరావు, డి. చిన్నారావు, టెక్కలి జిల్లా ఆసుపత్రి గైనకాలజిస్ట్ ఎమ్. ధనలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ టి. సంధ్యారాణి, సవర ముఖలిం గాపురం గ్రామ సర్పంచ్ బి. రాకేష్, వీఎల్వికె. గోపాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేప పిల్లలను విడిచి పెట్టిన వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-హిరమండలం: శనివారం హిరమండలం పీహెచ్‌సి వైద్యధికారి డా పీ సాయికుమార్ ఆధ్వ ర్యంలో హిరమండలంలోని తహసీల్దార్ కార్యాలయం కి ఎదురుగా ఉన్న సాకిజోల చెరువులో సుభలయ లోని నీరు నిల్వ ఉన్న మూడు ప్రదేశాలలో గంబుజియా చేపలను వైద్య సిబ్బంది విడిచిపెట్టారు ఈ సందర్భంగా డా. పీ. సాయి కుమార్ మాట్లాడుతూ దోమలు పెరుగుదల నివారణకు వాటి లార్వాలను చేపలు భుజించి దోమలును అరికడతాయని తెలిపారు హిరమండలం పీ హెచ్ సి కి 21800 చేప పిల్లలు అంద జేయగా వాటిని సిబ్బంది చే విడిచి పెట్టడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీ హెచ్ ఎన్ ఆదిలక్ష్మి, ఫీల్డ్ సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ ధ్యేయం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రజా సమస్యలు పరిష్కారమే గ్రీవెన్స్ ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన మండలం, నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కార్యకర్తలు నేతల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. వారి నుండి నేరుగా సమస్యలను తెలుసుకొని, అర్జీదారుల ద్వారా వచ్చిన ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, ఎవరు ఆందోళన చెందవద్దని, ఒకదాని తర్వాత ఒకటి పరిష్కారం అవుతాయని భరోసా ఇచ్చారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారానికి చలో కలెక్టరేట్

విశాలాంధ్ర-టెక్కలి: విద్యారంగ సమస్యలపై సెప్టెంబర్ 1న సోమవారం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలివల్లి మదన్ కుమార్, జిల్లా కన్వీనర్ రోహిత్ శనివారం ఒక ప్రకటన ద్వా రా తెలిపారు. ఈ ధర్నాలో జీవో నెంబర్ 77 వెంటనే రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించి న్యాయం చేయాలిని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల మరియు కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్లతో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు విద్యార్థి సంఘాలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవల సిందిగా కోరారు.

చింత జనార్దన్ రావు లేని లోటు తీర్చలేనిది

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం ఉద్దాన రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ చింత జనార్దన్ రావు మృతి పార్టీకి తీరని లోటని, వై సీపీకి ఆయన అందిం చిన సేవలు మరువలేమని మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా యువజన ప్రధాన కార్యద ర్శి మడియ రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం వజ్రపు కొత్తూరు మండలం ఉద్దానం రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ చింతు జనార్దన్ రావు ఇటీవల మృతి చెందిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను వైయస్సార్సీ పి మందస మండల నేతలు పరామర్శించి, జనార్దన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్ మాట్లాడుతూ, నాలుగు పర్యాయాలు ఉద్దానం రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ గా సేవలందించి, పంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. వైయస్సార్సీపి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి, అగ్ని కుల క్షత్రియ సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మడియా రామకృష్ణ మాట్లాడుతూ, చింతు జనార్దన్ రావు ఒక నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడే కాక, మంచి ప్రజా ప్రతినిధిగా ఈ ప్రాంత ప్రజలచే కొనియాడ బడిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి డాక్టర్స్ సెల్ పలా స నియోజకవర్గ విభాగపు అధ్యక్షులు మట్ట జయరాం, ఉద్దానం రామకృష్ణాపురం సర్పంచ్ చింత రామా రా వు, వైఎస్ఆర్సిపి యువజన నేత దున్న బుజ్జి, పలువురు వైసిపి నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గిరిజనలు రెవిన్యూ అధికారులు న్యాయం చేయాలి

గిరిజన శక్తి సంక్షేమ సంఘం డిమాండ్

విశాలాంధ్ర-మందస: దశాబ్దాలుగా తాతల తండ్రులు హయాం నుంచి ఇక్కడ వ్యవసాయం చేస్తున్నాం .. ఇప్పుడు ఎక్కడి నుంచో వచ్చిన గిరిజ నేతరుడు గిరిజనుల భూములను కాజేసేందుకు రావడంపై గిరిజనలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మందస మండలం కొండలోగాం పంచాయతీ పరిధి చాపరాయి గ్రామానికి చెందిన గిరిజనులు భూమి అయిన సర్వే నెంబర్ 102/7లో ఉన్న భూములను కబ్జా చేసేందుకు వీలుగా బడాబాబు ముందుకు రావడం పై గిరిజన శక్తి సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ మేరకు ఆ భూమిని సర్వేకు ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు సర్వేయర్ బాబురావు , వీఆర్వో తులసీదాస్ లు గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు అధికారులతో మాట్లాడుతూ కొత్త రికార్డులతో సర్వే చేస్తే తమకు న్యాయం జరగదని, అందువలన పాత రికార్డులతో సర్వే నిర్వహించాలని గిరిజనలు కోరారు... దీనికి అధికారులు గిరిజనులు చెప్పిన మాటలతో పాటూ ఇక్కడ భూమికి సంబంధించిన వారు ఇచ్చిన రెవెన్యూ పట్టా దారు పుస్తకాలు ఇతర ఆధారాలను అధికారులకు అందజేశారు. దీంతో సర్వేను వాయిదా వేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ నరసింహారావు, ఉపాధ్యక్షులు ఎస్. శాంతారావు, కార్యదర్శి కృష్ణ, సంఘం సభ్యులు ఎస్. బాలకృష్ణ, లక్ష్మణ్ రావు, మాజీ జడ్పిటిసి లక్య కుమారి, మాజీ సర్పంచ్ జగ్గారావు, త్రినాధరావు తిరుపతి పాల్గొన్నారు.

దోమలపై మహా యుద్ధం

5లక్షల గాంబూసియా చేపలు సిద్ధం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లా వ్యాప్తంగా దోమల నిర్మూలనకు ఐదు లక్షల గాంబూ సియా చేప పిల్లలను విడిచిపెట్టే మహా కార్యక్రమం ప్రారంభించామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శనివారం అరసవల్లి దేవస్థానం ఇంద్రపుష్కరినిలో 750 చేప పిల్లలను వదిలిన కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో పెరిగే దోమల బెడదను అరికట్టడంలో గాంబూసియా చేపలు అసలు అస్త్రం అని స్పష్టం చేశారు. దోమల లార్వా ఆక్సిజన్ కోసం నీటి మీదకు వచ్చిన క్షణంలో గాంబూసియా చేపలు వాటిని పూర్తిగా తినేస్తాయి. కుంటలు, చెరువులు, చిన్నపాటి నీటి నిల్వల్లో ఎక్కడైనా ఇవి జీవించగలవు. చిన్న సైజులో ఉన్నా వీటి వేగమే దోమలకు ముప్పు అని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 5 లక్షల చేప పిల్లలు విడిచిపెట్టే ప్రణాళికను త్వరగా పూర్తిచే యాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధుల నివారణకు గాంబూసియా జీవ వైద్య మవుతుందని ఇది పర్యావరణానికి హాని లేకుండా, సులభంగా దోమల పెరుగుదలను అడ్డుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. అనిత, జిల్లా మలేరియా అధికారి పి.వి. సత్యనారాయణ, అరసవల్లి దేవస్థానం ఈఓ ప్రసాదరావు, మెడికల్ ఆఫీసర్ డా. సాయి దివ్య, ఏఎంఓ శ్రీనివాసరావు, విబిడి కన్సల్టెంట్ ఎల్. శ్రీకాంత్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహం, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువులు వెంటన సరఫరా చేయండి

మంత్రి అచ్చెన్నకు మాదిన వినతి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటువంటి పరిస్థితుల్లో వెంటనే రైతాంగానికి యూరియా, డిఎపి, పొటాష్ వంటి ఎరువులు అవసరమైన మేరకు సరఫరా చేసి ఆదుకోవాలని వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు కంచిలి మండల టీడీపీ అధ్యక్షుడు మాదిన రామారావు విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళంలో మంత్రిని కలిసి కంచిలి మండల సమస్యలను విన్నవించారు. కంచిలి మండలం చిల్లపుట్టుగ గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాధితుల కుటు ం బాలకు నష్టపరిహారం ప్రభుత్వం అందించేలా చూడాలని కోరారు. మూడు నెలల క్రితం ముగ్గురు వ్యక్తులు విద్యుత్ షాక్‌తో మృతి చెందారని గుర్తు చేశారు. బీడీఆర్ పట్టాలు కలిగిన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించితప్పకుండా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్లే శంకుస్థాపన

విశాలాంధ్ర-హిరమండలం/ పాతపట్నం: శనివారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోనిపాతపట్నం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించడమే అన్నా క్యాంటీన్ లక్ష్యమని ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, త్వరలోనే నా నియోజకవర్గప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తామని ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉండే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఆ శ్రేణిలో అన్నా క్యాంటీన్ మరొక మైలురాయి అవుతుందని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు, ఏఎంసి చైర్మన్లు, డైరెక్టర్లు, ఐదు మండలాల అధ్యక్షులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

స్మార్ట్ కార్డులతో అక్రమాలకు చెక్

విశాలాంధ్ర-కవిటి: స్మార్ట్ రేషన్ కార్డులతో అక్రమాలకు చెక్ పడు తుందని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పొందల.కృ ష్ణారావు అన్నారు. పెద్దకర్రివానిపాలెం గ్రామంలో శనివారం లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి ఢిల్లీ, మాగువల్లి గణపతి, కర్రి. వెంకటేశం, సత్యనారాయణ, బాలయ్య, చంద్రయ్య, రామారావు, మహిళలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న మట్టి వినాయకుడు

విశాలాంధ్ర -సోంపేట: పట్టణంలోని చిన్నపల్లివీధిలో స్థానిక యువ కులు, ప్రజలు కలిసి నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగా నే ఈ ఏడాది కూడా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని తయా రు చేయించి పూజలు నిర్వహిస్తున్నారు. హనుమంతుడు ఎంతో భక్తితో సకల గణములకు అధిపతి అయిన వినాయకుడిని తన భుజస్కందాలపై ఎత్తుకుని వెళ్తున్న అపురూపమైన చిత్రాన్ని మట్టితో తయారు చేయించారు. సెప్టెంబర్ 4న అన్నదాన మహోత్సవ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఆలస్యంగా గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ రైల్ ప్రయాణం

విశాలాంధ్ర-జలుమూరు: విశాఖ గుణుపూర్ వెళ్లే ఎక్స్ప్రెస్ రైలు అలాగే గుణపూర్ నుండి విశాఖ వెళ్లే రైలు నాలుగు గంటలు ఆలస్యంగా నడు స్తుండడంతో ప్రయాణి కులు అవస్థలు పడ్డారు. శనివారం ఉదయం జలుమూరు మండలం తిలారు రైల్వే స్టేషన్ కు 8:30 నిమిషాలకు రావలసిన ఈ రైలు 11 గంటల ప్రాంతానికి చేరడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైలు ఆలస్యంగా నడుస్తున్నందున ప్రయాణి కులు ఆందోళన చెపుతున్నారు. విజయనగరం సమీపంలో రైల్వే లైన్లు పనులు జరుగుతున్నందున ఈ ఆలస్యానికి కారణం అని అధికారులు అంటున్నారు.

ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయండి

విశాలాంధ్ర-నందిగాం: మండలంలో ఉన్న 37 పంచాయతీలకు గాను 2025-26 ఆర్థిక సంవత్సరానికి ముందస్తు అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీపీ. నడుపూరు శ్రీనరామమూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచ్‌లకు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై డెప్యూటీ ఎంపీడీవో రాజారావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

వరి పొలంలో వ్యాన్ బోల్తా

విశాలాంధ్ర సంతబొమ్మాళి ప్రభుత్వ పౌరుసర్ఫరాల సంస్థకు సంబం ధించిన బియ్యం శనివారం సంతబొమ్మాళి మండలం కొల్లిపాడు వరి చేను పొలంలో బోల్తా పడింది. కొల్లిపాడు, సిపురం చౌక డిపోలకు చెందిన 197 బియ్యం బస్తాలు లోడ్‌తో వ్యాన్ వస్తున్న సమయంలో పొలంలో పల్టికొట్టింది. ఇందులో 77బస్తాలు బియ్యం పూర్తిగా పాడయ్యాయని సివిల్ సప్లై డీ టీ తెలిపారు.

పంచాయతీల అభివృద్ధిపై సూచిక

విశాలాంధ్ర-పోలాకి: మండలములో పంచాయ తీలు అభివృద్ధి పై పట్టు సాధించేందుకు మండల స్థాయి వర్క్ షాప్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సూర్య ప్రకాష్ అధ్యక్షతన శనివారం పంచాయతీ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ మేరకు పంచాయితీ కార్యదర్శులుకు సర్పంచులుకు ఎంపీటీసీలుకు మాస్టర్ ఆఫ్‌ట్రైని ముకుందరావు పంచాయతీ అభివృద్ధిపై ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2.0 వర్క్ షాప్ పంచాయతీ లు ర్యాంకింగ్ ఉండేందుకు అభివృద్ధి చెందేందుకు ఈ ట్రైనింగ్ లో భాగంగా 9 టీమ్స్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకోవడానికి పంచాయతీలు అభివృద్ధి చెందాలని ట్రైనింగ్‌లో సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనాథ్ ఈవోపిఆర్ డి పద్మావతి, వైస్ ఎంపీపీ కోట అప్పారావు, ఎంపీ టీసీలు, సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

శిల్లా' కుటుంబాన్ని పరామర్శించిన 'ధర్మాన'

విశాలాంధ్ర -ఆమదాలవలస: పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తగా పేరొందిన శిల్లా రంగ సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. మాజీమంత్రి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ధర్మాన ప్రసాదరావు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉల్లిపాయల పేరు చెబితే రంగా గుర్తుకు వస్తాడని అన్నారు. ఆయన మా సొంత కుటుంబ సభ్యుడని ధర్మాన తెలిపారు. మంచి వ్యాపారవేత్తగా పేరొందిన వ్యక్తి అని అన్నారు. కుటుంబ సభ్యులను భార్యా పిల్లలను పేరుపేరునా పలకరించి ఆయన సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు ఆమదాల వలస నియోజకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు వైయస్సార్ పార్టీ నాయకులు దుంపల శ్యామలరావు, పొన్నాడ చిన్నారావు, పొడుగు శ్రీనివాసరావు, సిల్లా మల్లికా ర్జునరావు తదితరులు ఉన్నారు.

కాల్వలు నిర్మాణంతో పారిశుద్ధ్య నిర్వహణ సాధ్యం

ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: రహదారులకు ఇరువైపులా కాల్వలు నిర్మాణం తోనే పారిశుధ్య నిర్వహణ సాధ్యపడుతుందని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శనివారం ఆమదాలవలస మున్సిపాలిటీలో 2, 12, 13, 14, 15, 16, 17 వ వార్డులలో రహదారులు మరియు కాలువల నిర్మాణ పనులను రూ.71.74 లక్షల బిపి ఎస్ మరియు ఎల్ ఆరఎస్ నిధులు తో చేపట్టనున్న కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని, ప్రతి వార్డులో రోడ్లు, కాలువలు, తాగు నీరు, లైటింగ్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా సాగర్, కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, పట్టణ మహి ళా అధ్యక్షురాలు బోయిన సునీత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తొమ్మిది నుంచి చంద్రశేఖర్, కూటమి నాయకులు గద్దయ్య వెంకట్రావు, కమిషనర్ తమ్మినేని రవి, ఇంజనీరింగ్ అధికారులు జాన్సన్, సచివాలయం సిబ్బంది, టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మామిడి

పాతపట్నం, కొత్తూరు పాతపట్నం వెలసియున్న ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు..ఇటీవలే పని ఒత్తిడి వలన కలిగిన స్వల్ప అనారోగ్యం కారణంగా విశాఖ పట్నం హాస్పిటల్ వైద్యం చే యించుకొని ఆరోగ్యం కుదుటపడ్డాక అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ మామిడి ఆయనకు అత్యంత ఆప్తుడు,ప్రముఖ సామాజిక వేత్త, ఏమ్ పి. ఇచ్చి దెవలప ర్స్ అధినేత భామిడి రాజుతో పాటు ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుషికొండపై కూటమి నాయకుల ఆరోపణలు అసత్యం : ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: రుషి కొండపై కూటమి నాయకులు, చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ చేస్తున్న ఆరోపణలు అసత్యమని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ఈ రోజు ప్రభుత్వం జివోలో స్పష్టంగా రుషికొండను పర్యాటక రిసార్ట్‌గా పేర్కొన్న కూటమి నాయకులు, అప్పుడు జగన్ ప్యాలెస్ అని ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. రుషి కొండ దగ్గరలో కూటమి నాయకులు ఫోటో షూట్లతో రాజకీయాలు నడిపిస్తే ప్రజలు నమ్ముతారు అనుకోవటం అవివేక మన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతి పక్షంలో ఉన్నా అదే స్థానం. అసెంబ్లీలో కూడా తీర్మానం చేశాం. అంతేకాక నాడు జగన్‌మో హన్‌రెడ్డి వలనే ప్లాంట్ ప్రైవైటీకరణ ఆ గిందని కేంద్ర మంత్రి కూడా చెప్పారు. ఇవన్నీ చూసిన తర్వాత కూడా కూటమి ప్రభుత్వా నికి కేంద్రంపై ప్రశ్నించే అధికారం లేకపోవటం విచారకరమని, కూటమి నాయకులు పబ్లిసిటీకి ఇచ్చిన ప్రాధాన్యత ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపా లని కోరారు.

రైతుల అభివృద్ధికి పిఎసిఎస్ దోహదం : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-జలుమూరు: రైతుల అభివృద్ధి కోసం సహకార సం ఘం నిరంతరం శ్రమిస్తుందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం సారవకోట మండలం సహకార సంఘ అధ్యక్షులుగా సీనియర్ నేత పొన్నాన బాలకృష్ణ నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రకాలుగా సొసైటీని అభివృద్ధి చేస్తున్నారని రైతులు సమస్యలను పరిష్కరిం చగల సమర్థుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మనాయుడు, అధికార పార్టీ రాష్ట్ర ప్రతినిధి ధర్మాన తేజ్ కుమా ర్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, స్థానిక సర్పంచ్ పొన్నాన శంకర్రావు, పలువురు డైరెక్టర్లు పాల్గొని ప్రమాణస్వీకారం చేశారు.

ఆర్థిక చేయూత అందించిన భానోజీ నాయుడు

విశాలాంధ్ర-రణస్థలం: మండలంలో రణస్థలం గ్రామానికి చెందిన నేతల ఆదినారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెం దాడు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఒక నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కై కుటుంబ పోషణ కోసం పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికు డిగా పనిచేసిన నేతల ఆదినారాయణ రోడ్డు ప్రమాదానికి గురై చనిపోవడం జరిగింది. ఆకుటుంబం పెద్ద దిక్కు కోల్పోవడంతో ఏ దిక్కుతోచనీ స్థితిలో అన్ని తానై నిలబడి కుటుం బ సభ్యులకు నివా సయోగ్యంగా డాబా ఇంటిని నిర్మించడం జరిగింది. ప్రజాసేవే పరమావధిక భావించి తనమైన శైలిలో ముందుకు వెళుతున్నం దుకు చాలా ఆనందంగా ఉందని పంచాయతీ ప్రజలు వార్డ్ నెంబ ర్ అప్పారావు, సీతారాం మరియు ప్రేమ్ యువత యూత్ మరి యుపెద్దలు, బాలాజీ నాయుడుకు అభినందనలు తెలుపుతున్నారు.

కుటీరపరిశ్రమల అభివృద్ధికి చేయూత: ఎమ్మెల్యే బగు

విశాలాంధ్ర-సారవకోట: మండలం బుడితి జంక్షన్ లో గురు శిష్య హస్తశిల్ప శిక్షణ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక నైపుణ్యాలతో కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం చేయూతను అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా బుడితి ఇత్తడి, కంచు వస్తువుల తయారీలో పేరుగాంచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మి నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతి నిధి ధర్మాన తేజ్ కుమార్, సారవకోట పిఎసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పోన్నాన సీతారాంనాయుడు, సర్పంచ్ పోన్నాన శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు మెండ మురళి కృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-నందిగాం: మండలంలోని పలు గ్రామాల్లో కొలువు దీరిన లంబోధరుడుకు మూడు రోజులపాటు పూజలు చేసి శనివారం ఘనంగా నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. నిమజ్జనం చేపట్టిన గ్రామాలలో పెద్దతామరాపల్లి (పెద్దదేవాంగుల వీధి, కొత్త వీధి), సవరబాణాపురం, బెనియావూరు, భర్తుపురం, కల్లాడ, మల్లివీడు, సాగరంపేట, సవరబాణాపురం ఉన్నాయి.

ఎన్టీఆర్ కాలనీ 17వ లైన్‌లో అన్నప్రమారాధన

విశాలాంధ్ర-టెక్కలి: మేజర్ పంచాయతీలో స్థానిక ఎన్టీఆర్ కాలనీ 17వ లైన్ లో శనివారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వరసిద్ధి వినాయకుడి మహోత్సవాల్లో భాగంగా కాలనీకి చెందిన రైజింగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో సుమారు 1000 మందికి అన్న ప్రసాద చేశారు. టెక్కలిలోని ఎన్టీఆర్ కాలనీతో పాటు పలు వీధులు నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.